సెట్ నెం - **III**

# 3163 (New)

## ఇంటర్మీడియట్ విద్యామండలి - ఆంధ్రప్రదేశ్
## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు - ఫిబ్రవరి / మార్చి - 2026
## మూల్యాంకన విధానము
# చరిత్ర - పేపరు- I (N)

సబ్జెక్ట్ కోడ్: 157

సమయము : 3 గంటలు మార్కులు :100

| క్ర.సం. | వాల్యూ పాయింట్స్ | మార్కులు | |
|---|---|---|---|
| **I.** | **Section - A** 10×1=10 | | |
| 1. | 1) గోధుమ, బార్లీ | 1 | 10M |
| 2. | 3) షాజహాన్ | 1 | |
| 3. | 4) సుభాష్ చంద్రబోస్ | 1 | |
| 4. | శాక్య | 1 | |
| 5. | దంతిదుర్గుడు | 1 | |
| 6. | మీరాబాయి | 1 | |
| 7. | కుమార గుప్తుడు | 1 | |
| 8. | కుతుబుద్దీన్ - ఐబక్ | 1 | |
| 9. | వరంగల్లు / ఓరుగల్లు / హనుమకొండ | 1 | |
| 10. | విలియం బెంటింగ్ | 1 | |
| **II.** | **Section - B** 15×2=30 | | |
| 11. | **కల్హణుడు** | | |
| జ. | * కల్హణుడు 'రాజ తరంగిణి' గ్రంథాన్ని సా.శ 12 వ శతాబ్దంలో రచించాడు. | 1 | 2M |
| | * ఈ చారిత్రక గ్రంథం కాశ్మీరు రాజుల చరిత్ర తెలుపుతుంది. | 1 | |
| 12. | **మహాస్నానవాటిక** | | |
| జ. | * మొహంజాదారోలోని ప్రజోపయోగ ప్రదేశం మహాస్నాన వాటిక. | 1 | 2M |
| | * ఈ దీర్ఘ చతురస్రాకారపు కొలను అడుగుభాగం కాల్చిన ఇటుకలతో నిర్మించారు. | 1 | |
| 13. | **వేదాలు** | | |
| జ. | * వేదం అనే పదం 'విద్' అనే సంస్కృత పదం నుంచి వచ్చినది. విద్ అనగా గొప్పజ్ఞానం. | 1 | 2M |
| | * వేదాలు నాలుగు అవి 1. ఋగ్వేదం 2. సామవేదం 3. యజుర్వేదం 4. అధర్వణ వేదం. | 1 | |
| 14. | **గణతంత్ర ప్రభుత్వం అంటే ఏమిటి ?** | | |
| జ. | * గణతంత్ర విధానంలో సభ, సమితి ముఖ్య పాత్ర పోషించాయి. | 1 | 2M |
| | * రాజు పదవి వంశపారంపర్యం కాదు. రాజు సభ, సమితి నిర్ణయాలు గౌరవించేవాడు. | 1 | |
| 15. | **విద్ధాంక నాణాల గురించి వివరించండి.** | | |
| జ. | * వెండి, రాగితో చేయబడిన విద్ధాంక నాణాలు పూ.సా.శ 6వ శతాబ్దంలో వాడుకలోకి వచ్చాయి. | 1 | 2M |
| | * వీటిపై కొండలు, చెట్లు, చేపలు, ఎద్దు, ఏనుగు, చంద్రవంక మొ॥న బొమ్మలు అచ్చువేసి ఉన్నాయి. | 1 | |
| 16. | **బహుభార్యత్వం** | | |
| జ. | * పూ.సా.శ 6వ శతాబ్దంనాటికి సమాజంలో బహుభార్యత్వం వాడుకలో ఉంది. | 1 | 2M |
| | * బహుభార్యత్వం అనగా ఒక పురుషుడు ఎక్కువ మంది భార్యలను కలిగి ఉండటం. | 1 | |
| 17. | **కళింగ యుద్ధం** | | |
| జ. | * పూ.సా.శ 261 లో జరిగిన కళింగ యుద్ధం అశోకుని జీవితంలో ఒక ముఖ్య ఘట్టం. | 1 | 2M |
| | * కళింగ యుద్ధం తర్వాత అశోకుడు దమ్మ విజయ సిద్ధాంతం ప్రకటించాడు. బౌద్ధం స్వీకరించాడు. | 1 | |


| క్ర.సం. | వాల్యూ పాయింట్స్ | మార్కులు | |
|---|---|---|---|
| **18.** | **ఐహోలు శాసనం** | | |
| జ | * ఐహోలు శాసనం రెండవ పులకేశి ఆస్థాన పండితుడు రవికీర్తి వేయించాడు. | 1 | 2M |
| | * ఈ శాసనం రెండవ పులకేశి విజయాల గురించి తెలుపుతుంది. | 1 | |
| **19.** | **బృహదీశ్వరాలయం** | | |
| జ. | * మొదటి రాజరాజ చోళుడు తంజావూరులో గొప్ప బృహదీశ్వరాలయం నిర్మించాడు. | 1 | 2M |
| | * ఈ అలయ విమానం 58 అడుగుల ఎత్తుతో చూపరులను విశేషంగా ఆకర్షిస్తోంది. | 1 | |
| **20.** | **కుతుబ్‌మినార్** | | |
| జ. | * కుతుబుద్దీన్ ఐబక్ ఢిల్లీలో కుతుబ్‌మినార్ నిర్మాణమును ప్రారంభించాడు. | 1 | 2M |
| | * దీని నిర్మాణమును ఇల్‌టుట్‌మిష్ పూర్తిచేసాడు. | 1 | |
| **21.** | **ఇబ్రహీంలోడి** | | |
| జ. | * లోడీ వంశంలో చివరివాడు ఇబ్రహీంలోడి | 1 | 2M |
| | * ఇతను క్రీ.శ 1526 లో జరిగిన మొదటి పానిపట్టు యుద్ధంలో బాబర్ చేతిలో ఓడిపోయి వదించబడ్డాడు. | 1 | |
| **22.** | **హుమయూన్** | | |
| జ. | * బాబర్ తరువాత హుమయూన్ మొగల్ సింహాసనాన్ని అధిష్టించాడు. | 1 | 2M |
| | * హుమయూన్ అనగా అదృష్టవంతుడు.కాని షేర్‌ఖాన్ చేతిలో ఓడిపోయి రాజ్యాన్ని కోల్పోయాడు. సా.శ 1555 లో తిరిగి ఢిల్లీని ఆక్రమించాడు. | 1 | |
| **23.** | **అబుల్ ఫజల్** | | |
| జ. | * అబుల్ ఫజల్ అక్బర్ కాలానికి చెందిన పండితుడు, చరిత్రకారుడు. | 1 | 2M |
| | * ఐనీ అక్బరి, అక్బర్ నామాలు రచించాడు. | 1 | |
| **24.** | **శంకరాచార్యుడు** | | |
| జ. | * శంకరాచార్యుడు భక్తి ఉద్యమానికి మూలకారకుడు. | 1 | 2M |
| | * ఇతడు అద్వైత తత్వశాస్త్రాన్ని బోధించారు, మోక్ష సాధనకు జ్ఞాన మార్గం బోధించారు. | 1 | |
| **25.** | **కబీర్** | | |
| జ. | * రామానందుని శిష్యులలో కబీర్ సుప్రసిద్ధుడు. హిందు, ముస్లిం ఐక్యత కోసం కృషిచేశారు. | 1 | 2M |
| | * కబీర్ బోధనలు 'దోహాల' రూపంలో సంకలనం చేయబడ్డాయి. | 1 | |
| **26.** | **నాయంకర వ్యవస్థ** | | |
| జ. | * కాకతీయ కాలంనాటి సైనిక వ్యవస్థలో నాయంకర వ్యవస్థ ఒక ముఖ్య లక్షణం. | 1 | 2M |
| | * నాయంకర వ్యవస్థ పూర్తిగా ప్రతిభపై ఆధారపడి కాకతీయ విజయాలలో ప్రముఖ పాత్ర పోషించింది. | 1 | |
| | * రెండవ ప్రతాప రుద్రుని కాలంలో 72 మంది నాయంకరులు ఉండేవారు | | |
| **27.** | **సైన్య సహకార పద్ధతి** | | |
| జ. | * భారతదేశంలో సైన్య సహకార పద్దతిని లార్డ్‌వెల్లస్లీ ప్రవేశ పెట్టాడు. | 1 | 2M |
| | * ఈ పద్ధతిలో ప్రవేశించిన మొదటి స్థానిక పాలకుడు హైదరాబాదు సుల్తాన్ నిజాం అలీ. | 1 | |
| **28.** | **రాణీ లక్ష్మీబాయి** | | |
| జ. | * లక్ష్మీబాయి అసలు పేరు మణికర్ణిక. | 1 | 2M |
| | * ఝూన్సీ ప్రాంతం నుంచి సా.శ 1857 లో తిరుగుబాటుకు ఈమె నాయకత్వం వహించింది. | 1 | |
| **29.** | **అతివాదులు** | | |
| జ. | * కాంగ్రెస్‌లో బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్, లాలా లజపతిరాయ్, అతివాద ధోరణికి ప్రాతినిథ్యం వహించారు. | 1 | 2M |
| | * స్వరాజ్య సాధనే తమ అంతిమ లక్ష్యంగా అతివాదులు ప్రకటించారు. | 1 | |
| **30.** | **టంగుటూరి ప్రకాశం పంతులు** | | |
| జ. | * మద్రాసులో 'సైమన్ గోబ్యాక్' ఉద్యమానికి టంగుటూరి ప్రకాశం పంతులు నాయకత్వం వహించారు. | 1 | 2M |
| | * పోలీసుల తుపాకులకు ఎదురునిలిచి ఆంధ్రకేసరిగా పేరుపొందారు. | 1 | |

| క్ర.సం | వాల్యూ పాయింట్స్ | మార్కులు | |
|---|---|---|---|
| III. | **Section - C** 9×4=36 | | |
| **31.** | **భారతదేశ చరిత్ర రచనలో సాహిత్య ఆధారాల పాత్ర ఏమిటి?** | | |
| జ. | 1. సాహిత్య ఆధారలు పాలకులు సాధించిన విజయాలు, అలాగే వివిధ కాలాల రాజకీయ, సాంఘీక, ఆర్ధిక, మత విషయాలను వెల్లడిస్తున్నాయి.<br>2. సాహిత్య ఆధారాలు 2 రకాలు అవి 1) స్వదేశీ సాహిత్యం 2) విదేశీ సాహిత్యం<br>**ఏ. స్వదేశీ సాహిత్యం:** ఇతిహాసాలు, పురాణాలు, జైన, బౌద్ధ సాహిత్యలు, కల్హణుని రాజ తరంగిణి, కౌటిల్యుని అర్ధశాస్త్రం ముఖ్యమైన స్వదేశిసాహిత్య రచనలు. | 2 | 4M |
| | **బి. విదేశీ సాహిత్యం:** గ్రీకు రోమన్ రచనల్లో మెగస్తనీస్ రాసిన ఇండికా, మౌర్యుల కాలానికి సంబంధించిన వివరాలను తెలియచేస్తుంది. టాలమి 'జాగ్రఫీ' మరియు ప్లిని 'నేచురల్ హిస్టరీ' భారతదేశంలోని వివిధి ప్రాంతాలను, వాణిజ్య మార్గాల గురించి ప్రస్తావించారు. | 2 | |
| **32.** | **ఆశ్రమ విధానం గురించి వివరించండి?** | | |
| జ. | మలివేద కాలంలో ఆశ్రమ విధానం అమల్లోకి వచ్చింది. 100 సంవత్సరాల జీవనకాలాన్ని 25 సంవత్సరాలు ఉన్న నాలుగు దశలుగా విభజించారు. | | 4M |
| | **1. బ్రహ్మచర్య:** పుట్టుక నుండి 25 సంవత్సరాలు | 1 | |
| | **2. గృహస్థ :** 25 – 50 సంవత్సరాలు | 1 | |
| | **3. వానప్రస్థ :** 50 – 75 సంవత్సరాలు | 1 | |
| | **4. సన్యాస :** 75 – 100 సంవత్సరాలు | 1 | |
| **33.** | **మగధ రాజ్య విజృంభణకు గల కారణాలు ఏమిటి?** (ఏవైనా 4 వాల్యూడ్ పాయింట్లు) | | |
| జ. | 1. మగధ సామ్రాజ్యం కొత్త రాజకీయ శక్తిగా ఏర్పడటానికి బింబిసార, అజాత శత్రువు, శిశునాగ, మహాపద్మనంద వంటి మగధ రాజుల సైనిక శక్తి, రాజనీతి మరియు దౌత్యనీతి కారణం | 1 | |
| | 2. మగధ రాజధానులైన రాజగృహ మరియు పాటలీపుత్రం కీలకమైన ప్రదేశాల్లో ఉండి శత్రు దుర్భేధ్యంగా ఉండేవి. | 1 | |
| | 3. మగధ భౌగోళికంగా ఇనుప నిక్షేపాలు విస్తారంగా ఉన్న ప్రాంతం అవడం వల్ల నాణ్యమైన ఆయుధ పరికరాలు, వ్యవసాయ పనిముట్లు తయారు చేసుకోగలిందింది. | 1 | |
| | 4. మగధ రాజ్యం గంగా తీరమైదాన ప్రాంతంలో ఉండటం, సారవంతమైన ఒండ్రుమట్టి నేల, సరైన వర్షపాతం మొదలైన వాటి వల్ల వ్యవసాయం అభివృద్ధి చెందింది. | 1 | |
| | 5. మగధ పొరుగు రాజ్యలతో జరిగిన యుద్ధాలలో మొదటిసారిగా పెద్ద ఎత్తున ఏనుగులను ఉపయోగించిన మొదటి రాజ్యం | | |
| **34.** | **అశోక ధమ్మం గురించి రాయండి.** (ఏవైనా 4 వాల్యూడ్ పాయింట్లు) | | |
| జ. | అశోక ధమ్మం అనేది ఒక కొత్త మతం కాదు. అలాగని ఒక రాజకీయ తత్వశాస్త్రం కూడా కాదు, అది ఒక జీవన విధానం. | | 4M |
| | 1. మానవులందరు తల్లిదండ్రుల పట్ల సేవాభావం, అహింసను ఆచరించడం, గురువుపట్ల గౌరవభావం, పెద్దల పట్ల విధేయత కలిగి ఉండాలి. | 1 | |
| | 2. రాజ్యంలో జంతుబలులను నిషేధించడం, పండుగ వేళల్లో గుమికూడటాన్ని నిషేధించడం, ఖరీదైన అర్ధంపర్ధం లేని సాంప్రదాయాలను నివారించడం | 1 | |
| | 3. యజమానులు బానిసపట్ల, అధికారులు ఖైదీలపట్ల దయాగుణంతో ఉండాలి. | | |
| | 4. అన్ని మతాల పట్ల గౌరవం, సహనం కలిగిఉండాలి. | 1 | |
| | 5. యుద్ధం ద్వారా కాకుండ ధమ్మ మార్గం ద్వారా విజయాన్ని సాధించాలి | 1 | |
| **35.** | **గౌతమీపుత్ర శాతకర్ణి యొక్క గొప్పతనం అంచనా వేయండి.** | | |
| జ. | 1. గౌతమీపుత్ర శాతకర్ణి (సా.శ 80 – 104) శాతవాహన వంశంలో 23వ రాజు | 1 | |
| | 2. శక రాజు నహపాణుడిని ఓడించి అతడు ముద్రించిన వెండి నాణేములను సేకరించి తన చిహ్నాలతో వాటిని గౌతమీపుత్ర శాతకర్ణి పున: ముద్రించాడు. | 1 | 4M |
| | 3. గౌతమీపుత్ర శాతకర్ణి తల్లి గౌతమీ బాలాశ్రీ వేయించిన నాసిక్ శాసనంలో ఇతడు విదర్భ, | | |

| క్ర.సం. | వాల్యూ పాయింట్స్ | మార్కులు | |
|---|---|---|---|
| | అస్మక, ములక, అకార, కుకురా ప్రాంతాల రాజులను జయించాడని పేర్కొంది. | 1 | |
| | 4. గౌతమీపుత్ర శాతకర్ణికి 'త్రిసముద్ర లోయ పితావాహన', 'క్షత్రియ దర్పమాణ మర్దన', ఆగమ నిలయం' వంటి అనేక బిరుదులు ఉన్నాయి. | 1 | |
| **36.** | **రెండవ పులకేసి గొప్పతనం ఏమిటి? (ఏవైనా 4 వాల్యుడ్ పాయింట్లు)** | | |
| జ. | 1. రెండవ పులకేసి(సా.శ 609 - 642) బాదామి చాళుక్యులలో అత్యంత శక్తిమైన మరియు గొప్ప రాజు అతడు సా.శ 609 లో సింహాసనం అధిష్టించాడు. | 1 | |
| | 2. ఇతడు కాదంబులను, గాంగులను, లాటులను, మాళ్వా, గుజ్జరులను మరియు పల్లవ మొదటి మహేంద్రవర్మను ఓడించాడు. | 1 | |
| | 3. వేంగి ప్రాంతాన్ని ఆక్రమించి తన తమ్ముడు కుబ్జ విష్ణువర్ధనుడిని పరిపాలకుడిగా చేశాడు. | 1 | 4M |
| | 4. చైనా యాత్రికుడు హుయాన్ త్సాంగ్ రెండవ పులకేసి గొప్పతనాన్ని మరియు అతని సైనిక శక్తిని కొనియాడాడు. | 1 | |
| | 5. పుష్య భూతి వంశానికి హర్షవర్ధనుడిని నర్మదా నది యుద్ధంలో ఓడించి బాదామి చాళుక్య రాజ్యాన్ని కాపాడాడు. ఈ విజయాన్ని గురించి రవి కీర్తి వేయించిన ఐహోల్ శాసనం తెలుపుతుంది. | | |
| | 6. రెండవ పులకేశి సా.శ 642 లో జరిగిన మణి మంగళ యుద్ధంలో పల్లవ రాజు మొదటి నరసింహ వర్మ చేతిలో ఓడిపోయి మరణించాడు. | | |
| **37.** | **రజియా సుల్తానా గురించి క్లుప్తంగా రాయండి. (ఏవైనా 4 వాల్యుడ్ పాయింట్లు)** | | |
| జ. | 1. ఇల్‌టుట్‌మిష్ తన కుమార్తె సుల్తానా రజియాను తన వారసురాలిగా ప్రకటించాడు. | 1 | |
| | 2. రజియా భారతదేశంలో మొటమొదటి మహిళా పాలకురాలు. | 1 | |
| | 3. మాలిక్ యాకుత్ అనే అబిసీనియా ముస్లింను అశ్వదళాధిపతిగా నియమించింది. | 1 | |
| | 4. రజియా స్త్రీ దుస్తులను విస్మరించి, తన ముఖాన్ని కప్పి ఉంచుకొని సభను నిర్వహించేది. | 1 | 4M |
| | 5. భటిండా గవర్నర్ అల్తునియా ఆమెపై తిరుగుబాటు చేశాడు. | | |
| | 6. ఈ సమయంలో తురుష్క ప్రభువులు ఇల్‌టుట్‌మిష్ మరొక కుమారుడు బహ్రామ్‌ను సింహాసనం పై కూర్చోపెట్టారు. | | |
| **38.** | **మొఘల్ చరిత్రలో నూర్జహాన్ పాత్ర** | | |
| జ. | 1. సా.శ 1611 లో జహంగీర్ నూర్జహాన్ (ప్రపంచ వెలుగు) అని పిలువబడే మెహరున్నీసాను వివాహం చేసుకున్నాడు. | 1 | |
| | 2. ఆమె ఉన్నత విద్యావంతురాలు, మేధావి, తెలివైనదే కాకుండా అధికార దాహం కలిగిన వ్యక్తి | 1 | 4M |
| | 3. నాణాలపై తన పేరును ముద్రించుకోవడంతో పాటు మొగల్ దర్బారులో జరిగే ఝరోకా - ఇ-దర్శన్ లో కూడా తానే పాల్గోనేది. | 1 | |
| | 4. నూర్జహాన్ జోక్యం దర్బారులో చీలికకు కారణమైంది. ఖుర్రం, మహబత్‌ఖాన్ తిరుగుబాట్లను ఎదుర్కొంది. | 1 | |
| **39.** | **భక్తి ఉద్యమం యొక్క ముఖ్యమైన సూత్రాలను వివరించండి. (ఏవైనా 4 వాల్యుడ్ పాయింట్లు)** | | |
| జ. | 1. దేవుడు ఒక్కడే. ఆయనను ప్రేమతో, భక్తితో పూజించాలి. | 1 | |
| | 2. దేవుని ముందు అందరూ సమానమే. మనిషి గౌరవం అతని చర్యలపై ఆధారపడి ఉంటుంది. కాని జన్మ హక్కులపై కాదు. | 1 | |
| | 3. చైతన్యవంతుడైన గురువు దేవుడిని చేరుకోవడానికి లేదా మోక్షాన్ని పొందడానికి ఎంతో అవసరం. | 1 | 4M |
| | 4. మతపరమైన ఆచారాలు, ఉత్సవాలు అర్ధరహితమైనవి. దేవునికి పూర్తిగా ఆత్మ సమర్పణ చేసుకోవడం ద్వారా మాత్రమే మనిషి దేవుడిని చేరుకోగలడు. | 1 | |
| | 5. విగ్రహారాధన, కుల భేదాలు, వర్గ ద్వేషాలను నివారించాలి. | | |
| **40.** | **రాక్షస - తంగడి యుద్ధం** (ఏవైనా 4 వాల్యుడ్ పాయింట్లు) | | |
| జ. | 1. రాక్షస - తంగడి యుద్ధాని తళ్ళికోట లేదా బన్నిహట్టి యుద్ధం అని కూడా అంటారు. | | |

| క్ర.సం. | వాల్యూ పాయింట్స్ | మార్కులు | |
|---|---|---|---|
| | ఇది సా.శ 1565 లో జరిగింది. | 1 | |
| | 2. అళియరామరాయలు దక్కన్ సుల్తానులకు వ్యతిరేకంగా అవలంభించిన 'విభజించు పాలించు' అనే విధానం రాక్షస - తంగడి యుద్ధానికి దారితిసింది. | 1 | 4M |
| | 3. గోల్కొండ, బీజాపూర్, అహ్మద్‌నగర్ వాళ్ళ మధ్య వైవాహిక సంబంధాలు రామరాయలకు వ్యతిరేకంగా దక్కన్ సుల్తానులందరినీ ఏకం చేశాయి. వీరి కూటమి విజయనగర సైనిక శిభిరంపై ఆకస్మిక దాడి చేసి రామరాయలను చంపివేశారు. | 1 | |
| | 4. తళ్లికోట యుద్ధాన్ని భారతదేశ చరిత్రలోని నిర్ణయాత్మక యుద్ధాల్లో ఒకటిగా పేర్కొనవచ్చు. | | |
| | 5. ఇది విజయనగర రాజ్యం యొక్క గొప్పతనాన్ని శాశ్వతంగా తుడిచిపెట్టింది. | 1 | |
| **41.** | **కార్న్ వాలిస్ సంస్కరణల ముఖ్యాంశాలు వివరించండి.** (ఏవైనా 4 వాల్యుడ్ పాయింట్లు) | | |
| జ. | 1. లార్డ్ కార్న్ వాలిస్ సా.శ 1786లో గవర్నర్ జనరల్‌గా నియమితుడయ్యాడు.ఇతడు భారత దేశంలో ఆధునిక పౌరసేవల పితామహుడిగా పరిగణించబడ్డాడు. | 1 | |
| | 2. ఇయన ఇంటియన్ సివిల్ సర్వీసుకోసం ప్రతిభ ఆధారిత నియామక విధానాన్ని ప్రవేశపెట్టాడు. | 1 | 4M |
| | 3. సా.శ 1793 లో శాశ్వత భూమి శిస్తు పద్ధతిని ప్రవేశపెట్టాడు. | | |
| | 4. కారన్ వాలీస్ బ్రిటిష్ సైన్యంలో భారతీయ సైనికుల ప్రాభవాని తగ్గించడానికి ఉన్నత స్థాయి ఉద్యోగాలు అన్ని యూరోపియన్లకు కేటాయించారు. | 1 | |
| | 5. కార్న్ వాలిస్ కలెక్టర్‌కు ఉన్న న్యాయ, పోలీస్ అధికారలను వేరు చేశారు. | 1 | |
| | 6. ఈయన సివిల్, క్రిమినల్ కోర్టులను ఏర్పాటు చేసి "కార్న్‌వాలిస్‌కోడ్" అనే కొత్త న్యాయ వ్యవస్థను ఏర్పటు చేశారు. | | |
| **42.** | **1857 తిరుగుబాటు యొక్క ఫలితాల గురించి రాయండి.** | | |
| జ. | 1. 1858 విక్టోరియా రాణి ప్రకటనతో భారతదేశంలో ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన రద్దు చేయబడింది. | 1 | |
| | 2. అక్టోబర్ 1, 1858 నాటి విక్టోరియా రాణి ప్రకటన భారతదేశా పాలన ఈస్ట్ ఇండియా కంపెనీ నుంచి బ్రిటిష్ రాజ కుటుంబానికి బదిలీ చేయబడింది. | 1 | |
| | 3. భారత గవర్నర్ జనరల్ పదవిని రద్దు చేసి వైస్రాయ్‌గా మార్చారు. అతను బ్రిటిష్ రాజ కుటుంబం తరపున భారత భూభాగాలకు అధిపతి. | 1 | 4M |
| | 4. విక్టోరియా రాణి ప్రకటన ప్రకారం భారతీయులకు న్యాయమైన పరిపాలన, సమాన అవకాశాలు కల్పిస్తామని హామి ఇచ్చారు. స్థానిక పాలకుల హక్కులు రక్షించబడతాయి. రాజ్య సంక్రమణ సిద్ధాంతం రద్దు చేయబడింది. భారతీయ పాలకులకు దత్తత హక్కు ఇవ్వబడింది. | 1 | |
| **43.** | **హెూం రూల్ ఉద్యమాన్ని విమర్శనాత్మకంగా పరిశీలింపుము.** (ఏవైనా 4 వాల్యుడ్ పాయింట్లు) | | |
| జ. | 1. భారతదేశానికి స్వపరిపాలన సాధించడం లక్ష్యంగా వచ్చిన ఉద్యమమే హెూం రూల్ ఉద్యమం | 1 | |
| | 2. హెూంరూల్ సాధన కోసం అనీబిసెంట్‌నేతృత్వంలో మద్రాసులో అడయార్ కేంద్రాన్ని, బాలగంగాధర్ తిలక్ నాయకత్వంలో బొంబాయిలో మరో శాఖను స్థాపించారు. | 1 | 4M |
| | 3. హెూంరూల్ లీగ్‌లు దేశవ్యాప్తంగా సభలు, సమవేశాలు, కరపత్రాల పంపిణి ద్వారా రాజకీయ కార్యకర్తల్లో నూతనోహాన్ని ప్రేరేపించింది. | 1 | |
| | 4. హెూంరూల్ ఉద్యమంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి అనిబిసెంట్ 'ది కామన్ వీల్' మరియు 'న్యూ ఇండియా' అనే రెండు ఆంగ్ల పత్రికలను ప్రారంభించింది. | 1 | |
| | 5. ఈ సమయంలోనే జాతియవాద ఉద్యమం కోసం కొత్తతరం నాయకులు పుట్టుకొచ్చారు. | | |
| **44.** | **మీకు ఇచ్చిన భారతదేశ పటంలో అశోక సామ్రాజ్యంలోని ఈ క్రింది ప్రదేశాలను గుర్తించండి.** | | |
| జ. | 1. పాటలీపుత్రం 2. తక్షశిల 3. సాంచి 4. కళింగ | | |


| క్ర.సం. | వాల్యూ పాయింట్స్ | | మార్కులు |
|---|---|---|---|




(లేదా)

మీకు ఇచ్చిన భారతదేశ పటంలో అక్బర్ సామ్రాజ్యంలోని ఈ క్రింది ప్రదేశాలను గుర్తించండి.

1. పానిపట్ 2. కనౌజ్ 3. చిత్తోడ్ 4. ఉజ్జయిని




| IV. | **Section - D** | 3×8=24 | |
|---|---|---|---|
| **45.** | **బౌద్ధమత బోధనలు** | | |
| | 1. పరిచయం : బుద్ధుని జీవితం–ఐదు సంఘటనలు<br>ఎ) జననం బి) మహాభినిష్క్రమణం<br>సి) నిర్వాణం డి) ధర్మచక్ర పరివర్తన ఇ) మహాపరి నిర్వాణం | 2 | 8M |
| | 2. బుద్ధుని బోధనలు<br>ఎ) ప్రపంచం దు:ఖమయం బి) ఈ దు:ఖానికి కారణం ఉంది.<br>సి) దు:ఖానికి గల కారణాన్ని తొలగించవచ్చు.<br>డి) అష్టాంగ మార్గాన్ని అనుసరిస్తే దు:ఖాన్ని అధిగమించవచ్చు. | 2 | |
| | 3. అష్టాంగ మార్గం<br>ఎ) సరియైన దృష్టి బి) సరియైన నిశ్చయం<br>సి) సరియైన వాక్కు డి) సరియైన క్రియ<br>ఇ) సరియైన జీవనం ఈ) సరియైన చర్య<br>ఎఫ్) సరియైన ఆలోచన హెచ్) సరియైన ధ్యానం | 2 | |
| | 4. ముగింపు :<br>బౌద్ధ సాహిత్యం, సంగీతులు, వాస్తు నిర్మాణం బౌద్ధమత వ్యాప్తి | 2 | |

| క్ర.సం. | వాల్యూ పాయింట్స్ | మార్కులు | |
|---|---|---|---|
| 46. | **మౌర్యుల పరిపాలన :** | | |
| | **ఆధారములు :** | 1 | |
| | కౌటిల్యుని 'అర్థశాస్త్రము' | | |
| | మెగస్తనీస్ 'ఇండికా' | | |
| | అశోకుని శాసనములు | | |
| | – కేంద్రప్రభుత్వము : చక్రవర్తి, మంత్రిమండలి | 2 | 8M |
| | – ప్రాదేశిక పాలన : 4 ప్రాదేశికములు. | | |
| | 1. ప్రాచ్య, 2. ఉత్తరాపధ, 3. అవంతీపధ, 4. దక్షిణపధ | | |
| | – స్థానిక పాలన :- మునిసిపల్ మరియు గ్రామీణ పాలన : | 2 | |
| | మెగస్తనీస్ ఇండికా మరియు కౌటిల్యుని అర్థశాస్త్రములలో వీటిపై దృష్టిసారించబడెను. | | |
| | – న్యాయ విధానము:- రెండు రకముల న్యాయస్థానములు | 1 | |
| | 1. ధర్మస్థీయ(సివిల్) 2. కంటకశోధన (క్రిమినల్) | | |
| | – గూఢచారి వ్యవస్థ | 1 | |
| | – సైనిక పాలన | 1 | |
| | 30 మంది సభ్యులతో కూడిన మిలటరీ సంఘము 6 ఉపకమిటీలుగా ఏర్పడును. | | |
| 47. | **శివాజీ పరిపాలనా వ్యాసం :** | | |
| | **శివాజీ పరిపాలన :** | 3 | |
| | సమానత్వం, న్యాయం, సహనం పై ఆధారపడి కొనసాగింది. | | |
| | అష్ట ప్రధానులు : 1. పీష్వా, 2. అమాత్య, 3. మంత్రి, 4. సచివ, 5. సుమంత్ | | |
| | 6. పండితరావు, 7. సేనాపతి, 8. న్యాయాధీశుడు | | 8M |
| | **పరిపాలనా విభాగాలు :** | | |
| | ఎ) నాలుగు రాష్ట్రాలు బి) జిల్లాలు సి) గ్రామాలు | | |
| | **భూమిశిస్తు విధానం :** | 1 | |
| | ఎ) జాగిర్దారీ విధానం రద్దు బి) రైత్వారీ విధానం ప్రవేశపెట్టాడు | | |
| | సి) చౌత్ - 1/4 డి) సర్దేశ్ ముఖి - 1/10 | | |
| | **సైనిక పాలన :** | 2 | |
| | ఎ) మొదటిసారి ధనరూపంలో వేతనాలు, బి) స్త్రీలను యుద్ధరంగంలో నిషేధం | | |
| | సి) యుద్ధంలో స్వాధీనం చేసుకున్న సొమ్మంతా చక్రవర్తికి అప్పగించాలి. | | |
| | **న్యాయపాలన :** | 2 | |
| | ఎ) సాంప్రదాయ పద్ధతులు పాటించాడు. | | |
| | బి) సమన్యాయం అనుసరించాడు, ధనవంతుడు, పేదవాడు, మత తేడాలు కాని చూపలేదు. | | |
| | సి) గ్రామాలలో - గ్రామ పంచాయితీలు | | |
| | డి) కేంద్రస్థాయిలో - న్యాయాధీసుడు నియామకం. | | |
| 48. | **శ్రీకృష్ణదేవరాయల సాహిత్యాలు - కళా పోషకాలు :** | | |
| | విజయ నగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన చక్రవర్తుల్లోకెల్ల గొప్ప వారు శ్రీకృష్ణదేవరాయులు | | |
| | 1. శ్రీకృష్ణ దేవరాయుల సంస్కృతంలో ఉషాపరిణయం, తెలుగులో ఆముక్తమాల్యద అనే గ్రంధాలను రాసాడు. | | 8M |
| | 2. ఇతని ఆస్థానంలో సంస్కృతం, తెలుగు, కన్నడ భాషలకు చెందిన కవులు వుండేవారు. | | |
| | 3. ఈయన ఆస్థానంలో ఉండే కవి పండితులను అష్టదిగ్గజాలు అని పిలుస్తారు. | | |
| | 4. వారిలో "మనుచరిత్ర" అనే గ్రంధాన్ని వ్రాసిన అల్లసాని పెద్దన ముఖ్యుడు. | | |
| | 5. నందితిమ్మన - పారిజాతాపహరణం, తెనాలి రామకృష్ణుడు - పాండురంగ మహత్యం. | | |
| | 6. శ్రీకృష్ణదేవరాయల ఆస్థానాన్ని భువన విజయం అంటారు. | | |
| | 7. శ్రీకృష్ణదేవరాయలను ఆంధ్రభోజుడు, సాహిత్య సమరాంగన సార్వభౌమ అనే బిరుదులు కలవు. | | |
| | 8. శ్రీకృష్ణదేవరాయల కాలంలో హజర రామదేవాలయం బాలకృష్ణ దేవాలయాలను నిర్మించారు. | | |

| క్ర.సం. | వాల్యూ పాయింట్స్ | మార్కులు | |
|---|---|---|---|
| 49. | భారత స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ పాత్ర :<br>**1. గాంధీజీ తొలిజీవితము :**<br>మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబర్ 2వ తేదీన, గుజారాత్‌లోని ఫోర్ బందర్‌లో జన్మించారు. ఇతడిని భారత జాతిపితగా పిలుస్తారు. అహింసా, సత్యాగ్రహాలు ఇతని ఆయుధాలు. భారత్‌లో మొదటి సత్యాగ్రహ దీక్ష బీహార్‌లోని చంపారన్ ప్రాంతంలో నీలిమందు రైతుల కోసం మొదటిగా దీక్ష చేశారు.<br>**2. తొలిపోరాటములు :**<br>ఎ) చంపారన్ సత్యాగ్రహము<br>బి) అహ్మదాబాద్ మిల్లు కార్మికుల నిరసన ఉద్యమం<br>సి) ఖేడా సత్యాగ్రహము | 3 | 8M |
| | **జాతీయోద్యమంలో గాంధీజీ పాత్ర:**<br>1. రౌలత్ సత్యాగ్రహము<br>2. ఖిలాఫత్ ఉద్యమం :<br>3. సహాయనిరాకరణ ఉద్యమము :<br>4. శాసనోల్లంఘన ఉద్యమము :<br>5. క్విట్ ఇండియా ఉద్యమము : | 5 | |


**D. SIVA NAGA RAJU**
Junior Lecturer in History
Govt. Jr. College
Penumaka,
Guntur District
Cell No : 7095760292

**T.Z. GNAN PAUL**
Junior Lecturer in History
SRR & CVR Govt. Jr. College,
Vijayawada,
NTR District
Cell No : 7396133015

**P. PRASADA RAO**
Junior Lecturer in History
Govt. Jr. College (Boys)
Srikakulam,
Srikakulam District
Cell No : 9550380516

**V. LAVANYA**
Junior Lecturer in History
Govt. Jr. College (Town)
Kurnool,
Kurnool District
Cell No : 9440017736

**G. SREENIVASULU**
Junior Lecturer in History
PSC & KVSC Govt. Jr. College,
Nandyal (Town & Dist),
Cell No : 8790851771.

**D.N.V.L.S RAMA RAJU**
Junior Lecturer in History
Dr.MGR Govt. Jr. College, Mummidivaram,
Dr. B.R.A. Konaseema District,
Cell No : 9908182979.

27/2/26.

**K. NARMADA**
Junior Lecturer in History
SKBR Govt. Jr. College,
Macherla, Palnadu Dist,
Cell No : 9063350567.